సాక్షి సంగారెడ్డి

ఆదివారం । 2 । జూలై । 2023



ప్రైవేట్ ఫీ'జులుం'

2023-24 విద్యాసంవత్సరంలో ఫీజులు పెంచి విద్యార్థుల తల్లిదండ్రులపై భారాన్ని యజమాన్యాలు మోపాయి. ఐఐటీ, నీట్, ఒలింపియాడ్ టెక్నో, ఈ టెక్నో తదితర పేర్లతో.. 25 నుంచి 50 శాతం వరకు పెంచాయి. 8లో



భారీగా మట్టి తరలింపు

గ్రామాల నుంచి అక్రమంగా మట్టి తరలుతోంది. రాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా అక్రమార్కులు మట్టిని తరలిస్తున్నారు. 9లో

అందరికీ నెగెటివ్



పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం పది మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగెటివ్ వచ్చిందని నిర్వాహకుడు మనోహర్ తెలిపారు. అదేవిధంగా ఆర్టీపీసీఆర్ టెస్టులు పది మందికి చేసినట్లు చెప్పారు.

న్యూస్‌రీల్

సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్



పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు టౌన్: ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. హైదరాబాద్‌లోని కోకాపేటలో నిర్మించిన 15 ఎంఎల్‌డీ(మిలియన్స్ ఆఫ్ లీటర్ ఫర్ డే) సామర్థ్యం కలిగిన ఎస్‌టీపీ(సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) ప్రారంభోత్సవానికి విచ్చేసిన మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని తొమ్మిదేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధిలోకి తీసుకొచ్చిన కేసీఆర్‌కు అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మంత్రి కేటీఆర్ విదేశీ పెట్టుబడులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు.

12న సదరం శిబిరం

సంగారెడ్డి మున్సిపాలిటీ: ప్రతీనెల నిర్వహించే సదరం శిబిరాన్ని ఈనెల 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి శనివారం తెలిపారు. సంబంధిత స్లాట్స్ జూలై 4వ తేదీన కేటాయిస్తారన్నారు. అర్హులైన అభ్యర్థులు మీసేవలో స్లాట్ బుక్ చేసుకుని, సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించే శిబిరానికి హాజరు కావాలన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే



వైద్యులను సన్మానిస్తున్న మంజీర రైతు సమాఖ్య అధ్యక్షుడు పృథ్వీరాజ్

సదాశివపేట(సంగారెడ్డి): డాక్టర్స్ డే కార్యక్రమాన్ని తెలంగాణ మంజీర రైతు సమాఖ్య అధ్యక్షుడు పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో శనివారం బసవసేవా సదన్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణ మండల పరిధిలోని వైద్యులు చంద్రశేఖర్, మాణిక్‌రాజ్, జెమియా, సత్యనారాయణ, అనిల్, హితేంద్ర, నిహారిక, నవ్యశ్రీ, సంతోష్ , నితిన్, సంగమణి, వంశీ, నీలేష్,సుష్మను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అనురాధ, మంజీర రైతు సమాఖ్య నాయకులు, లింగాయత్ బలిజ సమాజం జిల్లా అధ్యక్షుడు మధుశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు,

వైకుంఠపురంలో కలెక్టర్ దంపతుల పూజలు

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంఠపురంలో శనివారం కలెక్టర్ శరత్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆషాఢ మాసం శని త్రయోదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

4న జాబ్ మేళా

సంగారెడ్డి అర్బన్: జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి వందన శనివారం తెలిపారు. ఇన్స్యూర్ ఫిన్ సర్వ్ కంపెనీలో 20 ఉద్యోగాల భర్తీకి జూలై 4వ తేదీ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సంగారెడ్డి బైపాస్‌లోగల పాత వెలుగు ఆఫీస్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 30 నుంచి 60 సంవత్సరాల లోపు ఉండాలని, ఇంటర్మీడియట్, ఏదేని డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హతలు ఉండాలన్నారు. ఆసక్తి, అర్హతగల అభ్యర్థులు ఈనెల 4న నిర్ణీత సమయంలోగా నేరుగా జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 08455-271010 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.



గొర్రెల వేట

- కొనుగోలు కోసం మళ్లీ ప్రకాశం జిల్లాకు అధికారులు
- దశాబ్ది ఉత్సవాల్లో పంపిణీ చేసింది 24 యూనిట్లే
- మిగిలిన 3,971 యూనిట్ల గొర్రెలు అవసరం

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: గొర్రెల కొనుగోలు కోసం జిల్లా ప్రొక్యూర్‌మెంట్ టీం మళ్లీ ప్రకాశం జిల్లాకు వెళ్తోంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గొర్రెలు పంపిణీ చేసేందుకు అధికారుల బృందం అక్కడికి వెళ్లినప్పటికీ అనుకున్న మేరకు గొర్రెలు దొరక్కపోవడంతో తిరిగి వచ్చింది. ఇతర జిల్లాల నుంచి అధికారులు గొర్రెల కొనుగోలు కోసం అక్కడికి వెళ్లడంతో ఒక్కసారిగా డిమాండ్ ఏర్పడిందని, దీంతో ధరలు అమాంతం పెంచేశారని చెబుతున్నారు. కేవలం 24 యూనిట్లు మాత్రమే కొనుగోలు చేశారు. ఈ యూనిట్లనే జూన్ 9వ తేదీన నిర్వహించిన సంక్షేమ దినోత్సవం రోజున ఎమ్మెల్యేలు పంపిణీ చేశారు. మిగిలిన యూనిట్ల కోసం ఇప్పుడు మళ్లీ ప్రకాశం జిల్లాకు లబ్ధిదారులు, ప్రొక్యూర్‌మెంట్ టీంలను పంపుతున్నామని పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు.

పెరిగిన యూనిట్ వ్యయం

- ఐదేళ్ల క్రితం నాటికి ఇప్పటికి గొర్రెల ధరలు బాగా పెరగడంతో ప్రభుత్వం ఈ సబ్సిడీ గొర్రెల యూనిట్ వ్యయాన్ని కూడా పెంచింది. తొలివిడతలో రూ.1.25 లక్షలు ఉన్న యూనిట్ వ్యయం, ఇప్పుడు రూ.1.75 లక్షలకు పెంచింది.
- ఇందులో లబ్ధిదారులు రూ.43,750 చెల్లించాల్సి ఉండగా, మిగితా రూ.1,31,250లు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. కాగా ఇతర రాష్ట్రాల్లో కొనుగోలు చేసిన గొర్రెలకు బీమా చేయించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

సబ్సిడీపై గొర్రెల పంపిణీ

- గొర్రెల పెంపక దారులకు ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేస్తున్న విషయం విధితమే. జిల్లా వ్యాప్తంగా ఉన్న గొర్రెల పెంపకందారుల సొసైటీల్లో మొత్తం 31,028 మంది సభ్యులు ఉన్నారు.
- ఐదేళ్ల క్రితం తొలి విడతలో 19,203 మందికి గొర్రెల యూనిట్లను పంపిణీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. మిగిలిన 11,825 మందికి రెండో విడతలో పంపిణీ చేయాలని నిర్ణయించారు.
- ఇప్పటికే 3,995 మంది గొర్రెల పెంపకం లబ్ధిదారులు ఈ గొర్రెల యూనిట్లకు సంబంధించి తమ వంతు వాటా కింద చెల్లించాల్సిన రూ.43,750 అధికారుల ఖాతాల్లో జమ చేశారు.
- వీరందరికీ ఇప్పుడు గొర్రెల యూనిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఒక్కో యూనిట్ కింద 20 గొర్రెలు, ఒక పొటేలును పంపిణీ చేస్తారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు



యంత్రాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ తదితరులు

- జిల్లా ఆస్పత్రుల్లో 57 నుంచి 134కు పెంచిన టెస్టులు
- వర్చువల్‌గా ప్రారంభించిన మంత్రి హరీశ్ రావు
- నిత్యం పర్యవేక్షించాలని ఆదేశాలు

సంగారెడ్డి మున్సిపాలిటీ: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకున్నామని, 57 నుంచి 134కు టెస్టులు పెంచుతున్నట్లు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. శనివారం అన్ని జిల్లా ఆస్పత్రుల్లో టెస్టుల మిషన్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ముందుగా డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. తల్లి మనకు జన్మఇస్తే, డాక్టర్ పునర్జన్మ ఇస్తారన్నారు. పైసా ఖర్చు లేకుండా అన్ని రకాల టెస్టులు జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. టెస్టులు 57 నుంచి 134కు పెంచామని తెలిపారు. రోగి సెల్‌ఫోన్‌కు 24 గంటల్లోనే రిపోర్ట్ మెసేజ్ వస్తుందన్నారు. రాష్ట్రంలో ఎనిమిది పాథాలజీ, 16 రేడియాలజీ ల్యాబ్‌లు ఒకేసారి ప్రారంభించారు. పేదలకు టెస్టుల భారం తగ్గుతుందన్నారు. ఉచిత టెస్టుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక్కో రేడియాలజీకి రూ.6 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. కలెక్టర్ ప్రతీ రోజు మానిటరింగ్ చేయాలని సూచించారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య రంగంలో కొత్త శకం మొదలైందన్నారు. పైసా ఖర్చు లేకుండా 134 టెస్టులు చేస్తున్నట్లు రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభుగౌడ్, ఆర్ఎంఓ రవికుమార్, డాక్టర్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలో దేశం పురోగమిస్తోంది

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి



కేంద్ర పథకాలను ప్రచారం చేస్తున్న బీజేపీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి

వట్‌పల్లి(అందోల్): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో దేశం పురోగమిస్తోందని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం జోగిపేటలో తొమ్మిదేళ్ల బీజేపీ పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలను బీజేపీ ఇంటింటికి కార్యక్రమంలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందించడంతో పాటు వారి అభ్యున్నతికి కృషి జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు, మున్సిపాలిటీల్లో వైకుంఠధామాలు, సీసీ రోడ్లు, డంపింగ్ యార్డ్‌లు, మరుగుదొడ్ల నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, జిల్లా, మండల విస్తారిక్ రాయప్ప, జిల్లా నాయకులు జగన్నాథం, కొత్త శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సయ్య సాయి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు

- కార్మికులకు జీఓ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి
- మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు

కొండాపూర్(సంగారెడ్డి): గ్రామ పంచాయతీ కార్మికులకు జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించడంతోపాటు వారిని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నా వారికి కనీస వేతనం, చట్టపరమైన సౌకర్యాలు అమలు కావడం లేదన్నారు. తొమ్మిదేళ్లుగా కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, వారికి క్రమబద్ధీకరణ చేయాలని కోరినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ప్రభుత్వం వెంటనే సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయడంతోపాటు బిల్ కలెక్టర్లు, కారోబార్లను సహాయ కార్యదర్శిగా గుర్తించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనియన్లు ఆధ్వర్యంలో జేఏసీగా ఏర్పడి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌కు 17 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీనాటికి సమస్య పరిష్కరించని పక్షంలో 6వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తారని హెచ్చరించారు.

డీసీసీబీ ఉద్యోగుల నిరసన

సంగారెడ్డి అర్బన్: అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల అసోసియేషన్ పిలుపు మేరకు సంగారెడ్డిలోని డీసీసీబీ ఉద్యోగులు అఖిల భారత డిమాండ్స్ డే పాటించారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగులు మాట్లాడారు. సహకార బ్యాంకుల్లో రెండంచల విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

వ్యవసాయ కూలీ రేట్లు పెంచాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్



కరపత్రం విడుదల చేస్తున్న రాంచందర్

జహీరాబాద్ టౌన్: పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీ రేట్లను పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రాంచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కార్యాలయంలో కనీస చట్టాన్ని సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 శాతం మంది కూలీలు ఉన్నారని, వీరికి రెక్కాడితేనే డొక్కాడుతుందన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలతో కూలీలు పస్తులు ఉండాల్సి పరిస్థితి నెలకొందని వాపోయారు. రెండేళ్లకోసారి చట్టసవరణ చేయాలని, 12 ఏళ్లుగా కూలీల రేట్లను సవరించడంలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా దినసరి కూలీ రూ.600 పెంచాలన్నారు. ఈ మేరకు రెవెన్యూ, డీసీఎల్ యంత్రాంగం ప్రచారం నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి నర్సింహులు, నాయకులు మురళీ, లక్ష్మణ్, తుల్జారాం, నరేష్, అశోక్, సంజీవులు, సరోజమ్మ పాల్గొన్నారు.

ట్రైడెంట్ ఆస్తులు అమ్మి..

- రైతుల బకాయి చెల్లించేలా చర్యలు
- రెవెన్యూ యాక్టు అమలు చేసి న్యాయం చేస్తాం
- రైతులు అధైర్య పడొద్దు
- కలెక్టర్ శరత్



కర్మాగారాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శరత్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

జహీరాబాద్: చెరకు రైతుల బకాయి ఇప్పించేందుకు ట్రైడెంట్ కర్మాగారాన్ని అమ్మేలా చర్యలు చేపడతామని కలెక్టర శరత్ తెలిపారు. శనివారం జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోగల ట్రైడెంట్ చక్కెర కర్మాగారాన్ని ఎమ్మెల్యే కె.మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ ఎం.శివకుమార్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు పడిన బకాయిల విషయాన్ని అందుబాటులో ఉన్న కర్మాగారం ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. కర్మాగారం ఆస్తులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ విలేకరులతో మాట్లాడారు. ట్రైడెంట్ యాజమాన్యం రైతులకు రూ.12.05 కోట్లు, ఉద్యోగులకు ఆరు నెలల బకాయి పడిందన్నారు. ఈ బిల్లులు చెల్లించే విషయంలో జాప్యం చేస్తూ వచ్చిందని, ఉత్పత్తి అయిన చక్కెరను సైతం యాజమాన్యం విక్రయించిందని తెలిపారు. రైతులకు యాజమాన్యం పడిన బకాయిలను చెల్లించేందుకు రెవెన్యూయాక్టును అమలు చేయాలని కేన్ కమిషనర్ సిఫారసు చేశామన్నారు. రెవెన్యూ రికవరీ యాక్టు ప్రకారం ఉన్న స్థిర చరాస్తులను అమ్మి రైతుల బకాయి చెల్లిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఐదు నోటీసులకుగాను ఒక నోటీసు అందజేశామని తెలిపారు. నెల లోపు యాజమాన్యం స్పందించకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. కర్మాగారం కింద 50 ఎకరాలు ఉందని, కర్మాగారం విలువ సుమారు రూ.35 కోట్లు ఉందన్నారు. బకాయిల విషయంలో రైతులు ఆందోళన చెందొద్దన్నారు. మంత్రి హరీశ్ రావు సూచన మేరకు వచ్చి కర్మాగారాన్ని పరిశీలించామన్నారు. ఎమ్మెల్యే, డీసీఎంఎస్, సీడీసీ చైర్మన్ ప్రతీ నెల సమావేశమై బిల్లులు చెల్లించే విషయంలో యాజమాన్యంపై వత్తిడి తెస్తూ వచ్చారన్నారు. అయినా వారు అలసత్వం వహించారని వివరించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకారెడ్డి, కేన్ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్, ఆత్మ చైర్మన్ పెంటారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మచ్చేందర్ ఉన్నారు.



గీతం పరీక్ష కేంద్రం వద్ద హాల్ టికెట్‌ను చెక్ చేసుకుంటున్న అభ్యర్థులు



సంగారెడ్డిలో కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎస్పీ రమణకుమార్



పరీక్ష కేంద్రంలో తనిఖీలు నిర్వహిస్తున్న కలెక్టర్ శరత్

గ్రూప్-4 పరీక్ష ప్రశాంతం

- పేపర్-1కు 27,962 మంది.. పేపర్-2కు 27,826 మంది హాజరు
- వివరాలు వెల్లడించిన అధికారులు

సంగారెడ్డి టౌన్: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) నిర్వహించిన గ్రూప్-4 పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ డాక్టర్ శరత్ శనివారం తెలిపారు. ఈ పరీక్షకు మొత్తం 33,452 మంది అభ్యర్థులు హాజరుకావలసి ఉండగా, పేపర్-1కు 27,962 మంది హాజరయ్యారని, 5,490 మంది గైరాజరైనట్లు తెలిపారు. 83.59 శాతం హాజరయ్యారని పేర్కొన్నారు. మధ్యా హ్నం పేపర్-2కు 27,826 మంది హాజరుకాగా, 5626 మంది గైరాజరయ్యారని, హాజరు శాతం 83.18 శాతంగా నమోదైనట్లు తెలిపారు. సంగారెడ్డి పట్టణం బైపాస్‌లోని రిషి హైస్కూల్లో ఏ ర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశా రు. పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అభ్యర్థుల హాజరుపై ఆరా తీశారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ విజయ్కుమార్, అధికారులు ఉన్నారు.

పటాన్‌చెరు టౌన్, పటాన్‌చెరు: పటాన్‌చెరు, భానూర్, అమీన్‌పూర్ పోలీసుస్టేషన్‌ల పరిధిలో 31 పరీక్ష కేంద్రాల్లో గ్రూప్-4 పరీక్ష జరిగింది. సమయం దాటిన తరువాత వస్తే కేంద్రంలోకి అనుమతి ఉండదని చెప్పడంతో ముందుగానే చేరుకున్నారు. కేంద్రంలోకి ప్రవేశించే ముందు భద్రతా సిబ్బంది, గదిలోకి చేరుకున్న తరువాత ఇన్విజిలేటర్‌లు అభ్యర్థుల ఫొటో గుర్తింపు కార్డును పరిశీలించారు. కేంద్రాలను సంగారెడ్డి ఎస్‌బి అటాచ్ డీఎస్పీ వేణు గోపాల్ రెడ్డి, పటాన్ చెరు డీఎస్పీ భీంరెడ్డి, పటాన్‌చెరు సీఐ లాలు నాయక్, భానూర్-బీడీఎల్ సీఐ వినాయక్ రెడ్డి, అమీన్‌పూర్ సీఐ శ్రీనివాసు పర్యవేక్షించారు.

- నిర్ణీత సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్న అభ్యర్థులు
- తనిఖీ చేసి కేంద్రంలోకి అనుమతించిన అధికారులు
- పరీక్ష కేంద్రాలవద్ద పోలీసు బందోబస్తు



సమయం మించిపోవడంతో ఎల్లంకి కాలేజీలో అభ్యర్థిని అనుమతించని అధికారులు



ప్రైవేట్ ఫీ'జులుం'

2023–24 విద్యాసంవత్సరంలో ఫీజులు పెంచి విద్యార్థుల తల్లిదండ్రులపై భారాన్ని యజమాన్యాలు మోపాయి. ఐఐటీ, నీట్, ఒలింపియాడ్ టెక్నో, ఈ టెక్నో తదితర పేర్లతో.. 25 నుంచి 50 శాతం వరకు పెంచాయి. 8లో



భారీగా మట్టి తరలింపు

గ్రామాల నుంచి అక్రమంగా మట్టి తరలుతోంది. రాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా అక్రమార్కులు మట్టిని తరలిస్తున్నారు. 9లో



అందరికీ నెగెటివ్

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం పది మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగెటివ్ వచ్చిందని నిర్వాహకుడు మనోహర్ తెలిపారు. అదేవిధంగా ఆర్టీపీసీఆర్ టెస్టులు పది మందికి చేసినట్లు చెప్పారు.

న్యూస్‌రీల్

సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్



పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు టౌన్: ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. హైదరాబాద్‌లోని కోకాపేటలో నిర్మించిన 15 ఎంఎల్‌డీ(మిలియన్స్ ఆఫ్ లీటర్ పర్ డే) సామర్థ్యం కలిగిన ఎస్‌టీపీ(సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) ప్రారంభోత్సవానికి విచ్చేసిన మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని తొమ్మిదేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధిలోకి తీసుకొచ్చిన కేసీఆర్‌కు అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మంత్రి కేటీఆర్ విదేశీ పెట్టుబడులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు.

12న సదరం శిబిరం

సంగారెడ్డి మున్సిపాలిటీ: ప్రతీనెల నిర్వహించే సదరం శిబిరాన్ని ఈనెల 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి శనివారం తెలిపారు. సంబంధిత స్లాట్స్ జూలై 4వ తేదీన కేటాయిస్తారన్నారు. అర్హులైన అభ్యర్థులు మీసేవలో స్లాట్ బుక్ చేసుకుని, సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించే శిబిరానికి హాజరు కావాలన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే



వైద్యులను సన్మానిస్తున్న మంజీర రైతు సమాఖ్య అధ్యక్షుడు పృథ్వీరాజ్

సదాశివపేట(సంగారెడ్డి): డాక్టర్స్ డే కార్యక్రమాన్ని తెలంగాణ మంజీర రైతు సమాఖ్య అధ్యక్షుడు పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో శనివారం బసవసేవా సదన్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణ మండల పరిధిలోని వైద్యులు చంద్రశేఖర్, మాణిక్‌రాజ్, జెమియా, సత్యనారాయణ, అనిల్, హితేంద్ర, నిహారిక, నవ్యశ్రీ, సంతోష్ , నితిన్, సంగమణి, వంశీ, నీలేష్,సుష్మను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అనురాధ, మంజీర రైతు సమాఖ్య నాయకులు, లింగాయత్ బలిజ సమాజం జిల్లా అధ్యక్షుడు మధుశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు,

వైకుంఠపురంలో కలెక్టర్ దంపతుల పూజలు

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంఠపురంలో శనివారం కలెక్టర్ శరత్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆషాఢ మాసం శని త్రయోదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

4న జాబ్ మేళా

సంగారెడ్డి అర్బన్: జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి వందన శనివారం తెలిపారు. ఇన్స్యూర్ ఫిన్ సర్వ్ కంపెనీలో 20 ఉద్యోగాల భర్తీకి జూలై 4వ తేదీ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సంగారెడ్డి బైపాస్‌లోగల పాత వెలుగు ఆఫీస్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 30 నుంచి 60 సంవత్సరాల లోపు ఉండాలని, ఇంటర్మీడియట్, ఏదేని డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హతలు ఉండాలన్నారు. ఆసక్తి, అర్హతగల అభ్యర్థులు ఈనెల 4న నిర్ణీత సమయంలోగా నేరుగా జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 08455–271010 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.



గొర్రెల వేట

- కొనుగోలు కోసం మళ్లీ ప్రకాశం జిల్లాకు అధికారులు
- దశాబ్ది ఉత్సవాల్లో పంపిణీ చేసింది 24 యూనిట్లే
- మిగిలిన 3,971 యూనిట్ల గొర్రెలు అవసరం

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: గొర్రెల కొనుగోలు కోసం జిల్లా ప్రొక్యూర్‌మెంట్ టీం మళ్లీ ప్రకాశం జిల్లాకు వెళ్తోంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గొర్రెలు పంపిణీ చేసేందుకు అధికారుల బృందం అక్కడికి వెళ్లినప్పటికీ అనుకున్న మేరకు గొర్రెలు దొరక్కపోవడంతో తిరిగి వచ్చింది. ఇతర జిల్లాల నుంచి అధికారులు గొర్రెల కొనుగోలు కోసం అక్కడికి వెళ్లడంతో ఒక్కసారిగా డిమాండ్ ఏర్పడిందని, దీంతో ధరలు అమాంతం పెంచేశారని చెబుతున్నారు. కేవలం 24 యూనిట్లు మాత్రమే కొనుగోలు చేశారు. ఈ యూనిట్లనే జూన్ 9వ తేదీన నిర్వహించిన సంక్షేమ దినోత్సవం రోజున ఎమ్మెల్యేలు పంపిణీ చేశారు. మిగిలిన యూనిట్ల కోసం ఇప్పుడు మళ్లీ ప్రకాశం జిల్లాకు లబ్ధిదారులు, ప్రొక్యూర్‌మెంట్ టీంలను పంపుతున్నామని పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు.

పెరిగిన యూనిట్ వ్యయం

- ఐదేళ్ల క్రితం నాటికి ఇప్పటికి గొర్రెల ధరలు బాగా పెరగడంతో ప్రభుత్వం ఈ సబ్సిడీ గొర్రెల యూనిట్ వ్యయాన్ని కూడా పెంచింది. తొలివిడతలో రూ.1.25 లక్షలు ఉన్న యూనిట్ వ్యయం, ఇప్పుడు రూ.1.75 లక్షలకు పెంచింది.
- ఇందులో లబ్ధిదారులు రూ.43,750 చెల్లించాల్సి ఉండగా, మిగితా రూ.1,31,250లు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. కాగా ఇతర రాష్ట్రాల్లో కొనుగోలు చేసిన గొర్రెలకు బీమా చేయించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

సబ్సిడీపై గొర్రెల పంపిణీ

- గొర్రెల పెంపక దారులకు ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేస్తున్న విషయం విదితమే. జిల్లా వ్యాప్తంగా ఉన్న గొర్రెల పెంపకందారుల సొసైటీల్లో మొత్తం 31,028 మంది సభ్యులు ఉన్నారు.
- ఐదేళ్ల క్రితం తొలి విడతలో 19,203 మందికి గొర్రెల యూనిట్లను పంపిణీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. మిగిలిన 11,825 మందికి రెండో విడతలో పంపిణీ చేయాలని నిర్ణయించారు.
- ఇప్పటికే 3,995 మంది గొర్రెల పెంపకం లబ్ధిదారులు ఈ గొర్రెల యూనిట్లకు సంబంధించి తమ వంతు వాటా కింద చెల్లించాల్సిన రూ.43,750 అధికారుల ఖాతాల్లో జమ చేశారు.
- వీరందరికీ ఇప్పుడు గొర్రెల యూనిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఒక్కో యూనిట్ కింద 20 గొర్రెలు, ఒక పొటేలును పంపిణీ చేస్తారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు



యంత్రాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ తదితరులు

- జిల్లా ఆస్పత్రుల్లో 57 నుంచి 134కు పెంచిన టెస్టులు
- వర్చువల్‌గా ప్రారంభించిన మంత్రి హరీశ్ రావు
- నిత్యం పర్యవేక్షించాలని ఆదేశాలు

సంగారెడ్డి మున్సిపాలిటీ: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకున్నామని, 57 నుంచి 134కు టెస్టులు పెంచుతున్నట్లు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. శనివారం అన్ని జిల్లా ఆస్పత్రుల్లో టెస్టుల మిషన్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ముందుగా డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. తల్లి మనకు జన్మనిస్తే, డాక్టర్ పునర్జన్మ ఇస్తారన్నారు. పైసా ఖర్చు లేకుండా అన్ని రకాల టెస్టులు జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. టెస్టులు 57 నుంచి 134కు పెంచామని తెలిపారు. రోగి సెల్‌ఫోన్‌కు 24 గంటల్లోనే రిపోర్ట్ మెసేజ్ వస్తుందన్నారు. రాష్ట్రంలో ఎనిమిది పాథాలజీ, 16 రేడియాలజీ ల్యాబ్‌లు ఒకేసారి ప్రారంభించారు. పేదలకు టెస్టుల భారం తగ్గుతుందన్నారు. ఉచిత టెస్ట్‌ల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక్కో రేడియాలజీకి రూ.6 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. కలెక్టర్ ప్రతీ రోజు మానిటరింగ్ చేయాలని సూచించారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య రంగంలో కొత్త శకం మొదలైందన్నారు. పైసా ఖర్చు లేకుండా 134 టెస్టులు చేస్తున్నట్లు రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభుగౌడ్, ఆర్ఎంఓ రవికుమార్, డాక్టర్ ప్రభ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు

- కార్మికులకు జీఓ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి
- మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు

కొండాపూర్(సంగారెడ్డి): గ్రామ పంచాయతీ కార్మికులకు జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించడంతోపాటు వారిని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నా వారికి కనీస వేతనం, చట్టపరమైన సౌకర్యాలు అమలు కావడం లేదన్నారు. తొమ్మిదేళ్లుగా కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, వారికి క్రమబద్ధీకరణ చేయాలని కోరినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ప్రభుత్వం వెంటనే సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయడంతోపాటు బిల్ కలెక్టర్లు, కారోబార్లను సహాయ కార్యదర్శిగా గుర్తించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనియన్ల ఆధ్వర్యంలో జేఏసీగా ఏర్పడి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌కు 17 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీనాటికి సమస్య పరిష్కరించని పక్షంలో 6వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తారని హెచ్చరించారు.

డీసీసీబీ ఉద్యోగుల నిరసన

సంగారెడ్డి అర్బన్: అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల అసోసియేషన్ పిలుపు మేరకు సంగారెడ్డిలోని డీసీసీబీ ఉద్యోగులు అఖిల భారత డిమాండ్స్ డే పాటించారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగులు మాట్లాడారు. సహకార బ్యాంకుల్లో రెండంచల విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

మోదీ పాలనలో దేశం పురోగమిస్తోంది

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి



కేంద్ర పథకాలను ప్రచారం చేస్తున్న బీజేపీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి

వట్‌పల్లి(అందోల్): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో దేశం పురోగమిస్తోందని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం జోగిపేటలో తొమ్మిదేళ్ల బీజేపీ పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలను బీజేపీ ఇంటింటికి కార్యక్రమంలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందించడంతో పాటు వారి అభ్యున్నతికి కృషి జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు, మున్సిపాలిటీల్లో వైకుంఠధామాలు, సీసీ రోడ్లు, డంపింగ్ యార్డ్‌లు, మరుగుదొడ్ల నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, జిల్లా, మండల విస్తారక్ రాయప్ప, జిల్లా నాయకులు జగన్నాథం, కొత్త శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సయ్య సాయి తదితరులు పాల్గొన్నారు.

ట్రైడెంట్ ఆస్తులు అమ్మి..

- రైతుల బకాయి చెల్లించేలా చర్యలు
- రెవెన్యూ యాక్టు అమలు చేసి న్యాయం చేస్తాం
- రైతులు అధైర్య పడొద్దు
- కలెక్టర్ శరత్



కర్మాగారాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శరత్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

జహీరాబాద్: చెరకు రైతుల బకాయి ఇప్పించేందుకు ట్రైడెంట్ కర్మాగారాన్ని అమ్మేలా చర్యలు చేపడతామని కలెక్టర శరత్ తెలిపారు. శనివారం జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోగల ట్రైడెంట్ చక్కెర కర్మాగారాన్ని ఎమ్మెల్యే కె.మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ ఎం.శివకుమార్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు పడిన బకాయిల విషయాన్ని అందుబాటులో ఉన్న కర్మాగారం ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. కర్మాగారం ఆస్తులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ విలేకరులతో మాట్లాడారు. ట్రైడెంట్ యాజమాన్యం రైతులకు రూ.12.05 కోట్లు, ఉద్యోగులకు ఆరు నెలల బకాయి పడిందన్నారు. ఈ బిల్లులు చెల్లించే విషయంలో జాప్యం చేస్తూ వచ్చిందని, ఉత్పత్తి అయిన చక్కెరను సైతం యాజమాన్యం విక్రయించిందని తెలిపారు. రైతులకు యాజమాన్యం పడిన బకాయిలను చెల్లించేందుకు రెవెన్యూయాక్టును అమలు చేయాలని కేన్ కమిషనర్ సిఫారసు చేశామన్నారు. రెవెన్యూ రికవరీ యాక్టు ప్రకారం ఉన్న స్థిర చరాస్తులను అమ్మి రైతుల బకాయి చెల్లిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఐదు నోటీసులకుగాను ఒక నోటీసు అందజేశామని తెలిపారు. నెల లోపు యాజమాన్యం స్పందించకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. కర్మాగారం కింద 50 ఎకరాలు ఉందని, కర్మాగారం విలువ సుమారు రూ.35 కోట్లు ఉందన్నారు. బకాయిల విషయంలో రైతులు ఆందోళన చెందొద్దన్నారు. మంత్రి హరీశ్ రావు సూచన మేరకు వచ్చి కర్మాగారాన్ని పరిశీలించామన్నారు. ఎమ్మెల్యే, డీసీఎంఎస్, సీడీసీ చైర్మన్ ప్రతీ నెల సమావేశమై బిల్లులు చెల్లించే విషయంలో యాజమాన్యంపై వత్తిడి తెస్తూ వచ్చారన్నారు. అయినా వారు అలసత్వం వహించారని వివరించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకారెడ్డి, కేన్ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్, ఆత్మ చైర్మన్ పెంటారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మచ్చేందర్ ఉన్నారు.

వ్యవసాయ కూలీ రేట్లు పెంచాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్



కరపత్రం విడుదల చేస్తున్న రాంచందర్

జహీరాబాద్ టౌన్: పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీ రేట్లను పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రాంచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కార్యాలయంలో కనీస చట్టాన్ని సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 శాతం మంది కూలీలు ఉన్నారని, వీరికి రెక్కాడితేనే డొక్కాడుతుందన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలతో కూలీలు పస్తులు ఉండాల్సి పరిస్థితి నెలకొందని వాపోయారు. రెండేళ్లకోసారి చట్టసవరణ చేయాలని, 12 ఏళ్లుగా కూలీల రేట్లను సవరించడంలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా దినసరి కూలీ రూ.600 పెంచాలన్నారు. ఈ మేరకు రెవెన్యూ, డీసీఎల్ యంత్రాంగం ప్రచారం నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి నర్సింహులు, నాయకులు మురళీ, లక్ష్మణ్, తుల్జారాం, నరేష్, అశోక్, సంజీవులు, సరోజమ్మ పాల్గొన్నారు.



గీతం పరీక్ష కేంద్రం వద్ద హాల్ టికెట్‌ను చెక్ చేసుకుంటున్న అభ్యర్థులు



సంగారెడ్డిలో కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎస్పీ రమణకుమార్



పరీక్ష కేంద్రంలో తనిఖీలు నిర్వహిస్తున్న కలెక్టర్ శరత్

గ్రూప్–4 పరీక్ష ప్రశాంతం

- పేపర్–1కు 27,962 మంది.. పేపర్–2కు 27,826 మంది హాజరు
- వివరాలు వెల్లడించిన అధికారులు

సంగారెడ్డి టౌన్: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నిర్వహించిన గ్రూప్–4 పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ డాక్టర్ శరత్ శనివారం తెలిపారు. ఈ పరీక్షకు మొత్తం 33,452 మంది అభ్యర్థులు హాజరుకావలసి ఉండగా, పేపర్–1కు 27,962 మంది హాజరయ్యారని, 5,490 మంది గైరాజరైనట్లు తెలిపారు. 83.59 శాతం హాజరయ్యారని పేర్కొన్నారు. మధ్యాహ్నం పేపర్–2కు 27,826 మంది హాజరుకాగా, 5626 మంది గైరాజరయ్యారని, హాజరు శాతం 83.18 శాతంగా నమోదైనట్లు తెలిపారు. సంగారెడ్డి పట్టణం బైపాస్‌లోని రిషి హైస్కూల్లో ఏ ర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశా రు. పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అభ్యర్థుల హాజరుపై ఆరా తీశారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ విజయ్కుమార్, అధికారులు ఉన్నారు.

- నిర్ణీత సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్న అభ్యర్థులు
- తనిఖీ చేసి కేంద్రంలోకి అనుమతించిన అధికారులు
- పరీక్ష కేంద్రాలవద్ద పోలీసు బందోబస్తు

పటాన్‌చెరు టౌన్, పటాన్‌చెరు: పటాన్‌చెరు, భానూర్, అమీన్‌పూర్ పోలీసుస్టేషన్‌ల పరిధిలో 31 పరీక్ష కేంద్రాల్లో గ్రూప్–4 పరీక్ష జరిగింది. సమయం దాటిన తరువాత వస్తే కేంద్రంలోకి అనుమతి ఉండదని చెప్పడంతో ముందుగానే చేరుకున్నారు. కేంద్రంలోకి ప్రవేశించే ముందు భద్రతా సిబ్బంది, గదిలోకి చేరుకున్న తరువాత ఇన్విజిలేటర్‌లు అభ్యర్థుల ఫొటో గుర్తింపు కార్డును పరిశీలించారు. కేంద్రాలను సంగారెడ్డి ఎస్‌బి అటాచ్ డీఎస్పీ వేణు గోపాల్ రెడ్డి, పటాన్‌చెరు డీఎస్పీ భీంరెడ్డి, పటాన్‌చెరు సీఐ లాలు నాయక్, భానూర్–బీడీఎల్ సీఐ వినాయక్ రెడ్డి, అమీన్‌పూర్ సీఐ శ్రీనివాసు పర్యవేక్షించారు.



సమయం మించిపోవడంతో ఎల్లెన్ కాలేజీలో అభ్యర్థిని అనుమతించని అధికారులు

క్లుప్తంగా

విద్యుదాఘాతంతో జెర్సీ ఆవు మృత్యువాత



ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి మృతిచెందిన ఆవు

నంగునూరు(సిద్దిపేట): గడ్డి మేస్తున్న జెర్సీ ఆవు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన శనివారం పాలమాకులలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కవ్వం శ్రీనివాస్‌రెడ్డి రోజు మాదిరిగానే సూడితో ఉన్న తన ఆవును మేతకు వదిలాడు. గడ్డి మేస్తున్న క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. దీనిపై రైతులు విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో సరఫరా నిలిపివేశారు. పశువైద్య సిబ్బంది అక్కడికి చేరుకొని పంచనామా నిర్వహించారు. సుమారు 50 వేల నష్టం వాటిల్లిందని రైతు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

ఊరికి వెళ్లొచ్చేలోగా ఇల్లు గుల్ల

గజ్వేల్‌రూరల్: తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీకి పాల్పడిన సంఘటన పట్టణంలోని ధనలక్ష్మీ కాలనీలో శనివారం చోటుచేసుకుంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అనంతరావుపల్లికి చెందిన బైరం రమేష్ పట్టణంలోని ధనలక్ష్మీ కాలనీలో నివాసముంటున్నాడు. తొలి ఏకాదశి పండగ జరుపుకోవడానికి స్వగ్రామమైన అనంతరావుపల్లికి కుటుంబ సభ్యులతో కలిసి గత నెల 29న వెళ్లాడు. తిరిగి శనివారం ఉదయం వచ్చి చూసే సరికి ఇంటి తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోని బీరువాలో ఉండాల్సిన దుస్తులన్నీ చిందరవందరగా కింద పడి ఉన్నాయి. సుమారు 10 తులాల లాంగ్‌చైన్, నెక్లెస్, నల్లపూసల దండ, ఉంగరాలు, బుట్టాలు, చిన్నపిల్లల కమ్మలు, వెండి పట్టీలను దొంగలు తస్కరించారని గమనించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

పరీక్ష కేంద్రంలోకి చొరబడిన వ్యక్తి

సిద్దిపేట అర్బన్: గ్రూపు–4 పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేకుండా వచ్చిన వ్యక్తిపై స్థానిక త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. త్రీటౌన్ సీఐ భానుప్రకాష్ తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెల్లి గ్రామానికి చెందిన పుల్లూరు వంశీ గ్రూపు–4 పరీక్ష జరుగుతున్న ఇందూరు ఇంజినీరింగ్ కళాశాలలోకి వెనుక వైపు నుంచి అక్రమంగా చొరబడ్డాడు. ఇది గుర్తించిన కళాశాల సూపర్‌వైజర్ జయరాంరెడ్డి అతడిని పట్టుకొని లోపలికి ఎందుకు వచ్చావని ప్రశ్నించగా, తన ఇష్టం అంటూ దురుసుగా బదులిచ్చాడు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని లోపలికి ప్రవేశం లేకపోయినా అక్రమంగా చొరబడ్డాడని సూపర్‌వైజర్ ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

సేంద్రియ ఎరువులపై అవగాహన

సిద్దిపేటజోన్: స్థానిక డీసీఎంఎస్ కార్యాలయంలో శనివారం రైతులకు సేంద్రియ ఎరువుల వినియోగంపై డైరెక్టర్ కనకరాజు అవగాహన కల్పించారు. రైతులు పంటలకు సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. యూరియా ఎక్కువగా వాడొద్దని, దాని వల్ల జరిగే ఇబ్బందులపై అవగాహన కల్పించారు.

ప్రైవేటు ఫీజులుం

- 25 నుంచి 50 శాతం పెంచిన విద్యాసంస్థలు?
- నోట్‌బుక్స్, యూనిఫాం, స్టడీమెటీరియల్ అదనపు భారం

సదాశివపేట(సంగారెడ్డి): 2023–24 విద్యాసంవత్సరంలో ఫీజులు పెంచి విద్యార్థుల తల్లిదండ్రులపై భారాన్ని యజమాన్యాలు మోపాయి. ఐఐటీ, నీట్, ఒలింపియాడ్, టెక్నో, ఈ టెక్నో తదితర పేర్లతో.. 25 నుంచి 50 శాతం వరకు పెంచాయి. డొనేషన్లు, యూనిఫాం, బ్యాగులు, నోట్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్ అదనపు భారం. జూన్ 12 నుంచి విద్యాసంస్థలు పునఃప్రారంభం కావడం తెలిసిందే.



సదాశివపేట పట్టణంలో పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు బ్యాగులు కొంటున్న తల్లిదండ్రులు

- ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సర్కారు ఉచితంగా నోట్ బుక్స్, వర్క్ బుక్స్, యునిఫాం, సాక్సులు బూట్లు, బ్యాగ్‌లు ఉచితంగా అందజేస్తోంది. ఇవేమీ పట్టించుకోని పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లల్లో జాయినింగ్ చేస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని పలు విద్యాసంస్థల యజమాన్యాలు ఫీజులుం చేస్తున్నాయని తెలుస్తోంది.

భారం ఇలా

- సంగారెడ్డి జిల్లాలోని 440 ప్రైవేట్ స్కూళ్లలో సుమారు 2 లక్షల విద్యార్థులు చదువుతున్నారు. మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన, క్యాలిఫైడ్ టీచర్లు, బోధనలో నాణ్యతను కొలమానంగా తీసుకొని.. కొన్ని వాటికి అవే ఏ, బీ, సీ గ్రేడ్‌లుగా వర్గీకరించుకున్నాయి. అందుకు తగట్టు యజమాన్యాలు ఫీజులు భారీగా వసూలు చేస్తున్నాయి.
- నర్సరీ నుంచి 7వ తరగతి వరకు ఏడాదికి రూ.15 వేల నుంచి 30 వేల వరకు వసూలు చేస్తున్నాయి. 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ రూ 20,000 నుంచి 50,000పైగా తీసుకుంటున్నాయి. రెసిడెన్షియల్ స్కూల్స్ అయితే లక్షల్లో వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది.
- కాగా ప్రతి విద్యార్థికీ యూనిఫాం, బ్యాగులు, పుస్తకాలు, బూట్లు తప్పనిసరి. చాలా వరకు ఆయా ప్రైవేట్ స్కూళ్లలోనే లభ్యమవుతున్నాయి. పలు పాఠశాలలు మాత్రం బయట కొనాలని చెబుతున్నాయి.
- ప్రస్తుతం ఒక్కో జత యునిఫాం ధర రూ.800 నుంచి 1200 వరకు ఉంది. స్పోర్ట్స్, వైట్ డ్రెస్ ఒక్కొక్కటీ రూ.వెయ్యి నుంచి 1,500 వరకు ఉంది. కనీసం 2 జతల యూనిఫాంలు తప్పనిసరి. దీంతో ఒక్కో విద్యార్థి తల్లిదండ్రులపై రూ.1,600 నుంచి 2 వేల వరకు భారం పడుతోంది.
- 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు బయట ముద్రించిన పుస్తకాలు బోధించే వెసులుబాటు ఉంది. కానీ 6 నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వం ముద్రించిన పుస్తకాలే కచ్చితంగా వాడాలనే నిబంధన ఉంది. ప్రభుత్వం ముద్రించిన పాఠ్య పుస్తకాలు బయట నుంచి తెచ్చుకుంటారు.
- విదార్థులు చాలా వరకు నోట్స్ బుక్స్, స్టడీ మెటీరియల్ స్కూల్‌లోనే కొంటుంటారు. దీంతో 5వ తరగతి వరకూ ఏ స్కూల్‌కు చెందిన పుస్తకాలు అక్కడే విక్రయిస్తారు. పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ కోసం రూ.4 వేల నుంచి 10వేల వరకు వసూలు చేస్తున్నారు. ఐఐటీ, అబాకస్ పుస్తకాలు అయితే ప్రత్యేకంగా కొనాల్సిందే.
- ఇక స్కూల్ బ్యాగు ధర రూ.400 నుంచి 900 వరకు ఉంది. ప్రతి విద్యార్థికీ కనీసం 2 జతల షూ అవసరం కాగా జత రూ.200 నుంచి 600 ఉంది. ఆటో చార్జీలు, స్కూల్ బస్ ఖర్చులు ఒక్కో పాఠశాలకు ఒక్కోలా ఉన్నాయి. ఇదంతా తల్లిదండ్రులకు అదనపు భారమే కానుంది.



సదాశివపేటలో విద్యార్థులకు అమ్మకానికి ఉంచిన బ్యాగులు

నిబంధనలు పాటించాలి

ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రైవేట్ యజమాన్యాలు ఫీజులు వసూలు చేయాలి. ప్రజల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఫీజులు తీసుకోవాలి. పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పిస్తే ఇటు ఇంగ్లిష్ మీడియంలోనే విద్య అభ్యసించవచ్చు అటు ఫీజులు, డ్రెస్సులు, పాఠ్యపుస్తకాల కొనే సమస్యలుండవు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం.

– వెంకటేశ్వర్లు, డీఈఓ, సంగారెడ్డి

ఏసీబీ పేరుతో బెదిరింపులు

- రూ.3 లక్షలు డిమాండ్ చేసిన సైబర్ కేటుగాడు
- బాధితుల ఫిర్యాదుతో గుట్టురట్టు

సిద్దిపేటకమాన్: ''నేను ఏసీబీ అధికారిని. మీపై దాడులు చేయకుండా ఉండాలంటే డబ్బులు పంపించాలి'' అంటూ జిల్లా అధికారులకు సైబర్ నేరగాడు ఫోన్ చేసిన ఉదంతం సిద్దిపేటలో వెలుగు చూసింది. పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత కథనం ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి ఏసీబీ హెడ్ ఆఫీస్ హైదరాబాద్ నుంచి మాట్లాడుతున్నానని జిల్లా పరిధిలోని ముగ్గురు జిల్లా అధికారులకు ఫోన్ చేశాడు. తాము డబ్బులు తీసుకున్నట్లు తమపై అవినీతి ఆరోపణలున్నట్లు వారికి ఫిర్యాదొచ్చిందన్నాడు. రూ.3లక్షలు పంపిస్తే తమపై విచారణ చేసి కొట్టివేస్తామని, తమకు ఎలాంటి సమస్య రాకుండా చూసుకుంటానని, లేదంటే ఏసీబీ దాడులు చేస్తామని బెదిరించాడు. దీంతో అనుమానం వచ్చిన ముగ్గురు జిల్లా అధికారులు వెంటనే జాతీయ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేశారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు ఎవరూ కూడా గుర్తు తెలియని వ్యక్తులు, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మకూడదని, ఇలాంటి ఫోన్ కాల్స్ వస్తే వెంటనే సంబంధిత పోలీస్ట్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అని సీపీ శ్వేత సూచించారు.

పెయింటర్ దుర్మరణం

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే మృతిచెందాడని తోటి కార్మికుల ఆరోపణ

పటాన్‌చెరు టౌన్: కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పెయింటర్ భవనంపై నుంచి పడి మృతిచెందాడని తోటి కార్మికులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటన పటాన్‌చెరు పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మహారాష్ట్రకు చెందిన నవజాత్ మారుతి(27) అనే కార్మికుడు తోటి కార్మికులతో కలిసి మండలంలోని ఇస్నాపూర్‌కు చెందిన లేబర్ కాలనీలో నివసిస్తున్నాడు. హైదరాబాద్ హఫీజ్ పేటకు చెందిన డ్యానేశ్వర్ వద్ద పనికి కుదిరాడు. ఇస్నాపూర్ సందీరా ఇన్‌ఫ్రా ప్రాజెక్టు నిర్మాణ సంస్థ నిర్మించిన భవనంలో ముగ్గురు కార్మికులతో కలిసి మారుతి పెయింటింగ్ పని చేస్తున్నాడు. శనివారం ఉదయం పనులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు 6వ అంతస్తు నుంచి జారి పడగా తీవ్రగాయాలయ్యాయి. వెంటనే చికిత్స కోసం పటాన్‌చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఎలాంటి భద్రతా చర్యలు కాంట్రాక్టర్ తీసుకోకుండా నిర్లక్ష్యంగా పనులు చేయించినందున మారుతి చనిపోయాడని తోటి కూలీ దోదిబాతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

19 మంది జూదరుల అరెస్ట్

రూ. 50,600లు స్వాధీనం

మెదక్ జోన్: పేకాటరాయుళ్లను పోలీసులు అరెస్టు చేసి, వారి నుంచి ఆటో, బైక్‌లతోపాటు నగదు స్వాధీనం చేసుకున్నారు. మండల పరిధిలోని సంగాయిగూడ గ్రామపంచాయతీ పరిధిలో గల పెద్ద బ్బాయి తండా శివారులో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో పాపన్నపేట, కొల్చారం, మెదక్ మండలాలకు చెందిన 12 మంది పేకాట ఆడుతున్నారన్న సమాచారం పోలీసులకు చేరింది. వారు అక్కడి వెళ్లి 19 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2 ఆటోలు, 13 బైకులు, రూ.50,600 స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు మెదక్ రూరల్ ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి..



మృతుడు సురేశ్ (ఫైల్)

తూప్రాన్: అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతిచెందిన సంఘటన పట్టణ కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ సురేశ్ కుమార్ కథనం ప్రకారం.. శ్రీరాంనగర్ కాలనీ నివాసి తలారి సురేశ్(30) కూలీ పని చేసుకుంటాడు. రోజులా శుక్రవారం పని కోసం వెళ్లిన సురేశ్ రాత్రైనా ఇంటికి తిరిగి రాలేదని సోదరుడు మల్లేశం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శనివారం ఉదయం ప్రభుత్వాస్పత్రికి కొందరు వ్యక్తులు సురేశ్‌ను వాహనంలో తీసుకొచ్చి వదిలి వేసి వెళ్లిపోయారు. అప్పటికే సురేశ్ మృతి చెందినట్లు ఆస్పత్రి సిబ్బంది నుంచి తమకు ఫోన్‌లో సమాచారం అందించారు. మార్చురీ గదిలో మృతుడు సురేశ్ నోటి నుంచి నురుగ వస్తుందని సోదరుడు మల్లేశం తెలిపారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని నంబరు–1 అనే కల్లు దుకాణంలో కల్లు తాగి అక్కడే చనిపోవడంతోనే వారే ఆస్పత్రికి తరలించినట్లు తెలిసిందన్నాడు. సురేశ్ మృతిపై పలు అనుమానాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ సురేశ్‌కుమార్ తెలిపారు.


గాయపడ్డ వ్యక్తి మృతి



కేశయ్య (ఫైల్)

పాపన్నపేట(మెదక్): విద్యుదాఘాతంతో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి చికిత్సపొందుతూ శనివారం మృతిచెందాడు. ఎస్ఐ విజయకుమార్ కథనం ప్రకారం మండల పరిధిలోని శానయపల్లికి చెందిన బనిగంటి కేశయ్య (57) వ్యవసాయం చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత నెల 23న పొలంవద్దకు వెళ్లి తెగిపడ్డ విద్యుత్ తీగ తగిలి షాక్‌కు గురయ్యాడు. చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం జూన్ 29న గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న కేశయ్య మృతిచెందాడు. భార్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పుట్టింటికి వచ్చిన మహిళ..



గాలిస్తున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు

మనోహరాబాద్(తూప్రాన్): పుట్టింటికి వచ్చిన మహిళ ఇంటి నుంచి బయటికి వెళ్లి అదృశ్యమైన ఘటన మనోహరాబాద్‌లో చోటుచేసుకుంది. ఊరు శివారులో ఉన్న బావిలో దూకినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని కూచారానికి చెందిన మజ్జతి కృష్ణమూర్తి తన చిన్న కూతురైన సారజ్య సరిత (40)ను ఇరవై ఏళ్ల క్రితం బీబీనగర్ మండలం చిన్న రాఘవులపల్లికి చెందిన సత్యనారాయణతో వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు కుమారులున్నారు. నెలక్రితం సరిత భర్త చనిపోయాడు. 2 రోజులు క్రితం కుటుంబీకులు సరితను పుట్టినిల్లయిన కూచారానికి తీసుకొచ్చారు. కాగా శుక్రవారం సాయంత్రం ఇంట్లోంచి బయటకు వెళ్లిపోయింది. గమనించిన తల్లిదండ్రులు ఆమె కోసం చుట్టుపక్కల గాలించారు. అయితే గ్రామం పక్కనే గల చౌటబావి వైపు వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. వారు అందించిన సమాచారం మేరకు పోలీసులు, నర్సాపూర్ ఫైర్ సిబ్బంది బావిలో దూకిందేమోనన్న అనుమానంతో గాలిస్తున్నారు. ఈ విషయమై ఎస్ఐ సందీప్‌రెడ్డిని వివరణ కోరగా, తమకు కుటుంబ సభ్యులు కూతురు అదృశ్యమైనట్లు తెలిపారన్నారు. బావిలో దూకినట్లు అనుమానం వ్యక్తం చేశారు. వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

ధర దడ

- టమాటా కిలో రూ. 80, పచ్చి మిర్చి రూ. 160
- దిగుబడి తగ్గడం ఓ కారణం



సంతలో విక్రయిస్తున్న టమాటా, పచ్చిమిర్చి

జహీరాబాద్ టౌన్: కూరగాయల ధరలు మండుతున్నాయి. దీనికి తోడు టమాటా ధర దడపుట్టిస్తుండగా, పచ్చిమిర్చి రేటు ఘాటెక్కిస్తోంది. ఇక జహీరాబాద్ ప్రాంతంలో దిగుబడి తగ్గిపోవడం కూడా ధరల పెరుగుదలకు కారణమైంది. ఇప్పటికే సాధారణ కూరగాయల రేట్లు హడలెత్తిస్తుండగా ఈ కోవలోకి టమాట, పచ్చిమిర్చి చేరాయి. మొన్నటి వరకు టమాట కిలో 20 రూపాయలు ఉండగా అమాంతం పెరిగింది. వారంతపు సంతలో కిలో రూ. 80లు కాగా, మార్కెట్‌లో రూ.100కు చేరింది. జహీరాబాద్ ప్రాంతంలో టమాటా దిగుబడి పడిపోయింది. దీంతో హైదరాబాద్, అనంతపురం ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి అవుతుండడం కూడా ధర ఆకాశన్నంటడానికి కారణమైంది. అలాగే మార్కెట్‌లో పచ్చిమిర్చి కిలో రూ. 160 పలుతోంది. పచ్చిమిర్చి కూడా ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడి వస్తుండడం, అదికూడా రికార్డు స్థాయిలో మిర్చి ధర పలుకుతోంది. మార్కెట్లో తోటకూర మినహా కూరగాయల ధరలు కిలో రూ.80 పైనే ఉన్నాయని వినియోగదారులు పేర్కొంటున్నారు. గోరు చిక్కుడు, బీరకాయ, క్యారెట్, వంకాయ, కొత్తిమీర ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కూరగాయల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు అయోమయంలో పడుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

- ఎనిమిది మందికి గాయాలు
- మరొకరి పరిస్థితి విషమం
- నిజామాబాద్‌లో ఘటన
- క్షతగాత్రులంతా సిద్దిపేట పౌల్ట్రీ ఫారంలో కూలీలు



లారీ, బొలేరో ఢీకొన్న దృశ్యం



రాజు మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

బాల్కొంద(నిజామాబాద్): లారీ, బొలేరో ఢీకొనగా ఒకరు మృతిచెందారు. ఈ ప్రమాదంలో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం వేంపల్లి శివారులో జాతీయ రహదారి 44 పై శనివారం తెల్లవారుజాము జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా కేంద్రంగా కోళ్ల పౌల్ట్రీ ఫారాలలో పనిచేస్తున్న తొమ్మిది మంది బిహార్ కూలీలు సొంత గ్రామాలకు వెళ్తుండగా వెంపల్లి శివారు జాతీయ రహదారి 44పై బొలేరో, లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బొలేరో లారీ కిందకు చొచ్చుకుపోయింది. బొలేరో డ్రైవర్ శ్యాంసుందర్ యాదవ్‌కు, అతడి పక్కన కుర్చున్న హమాలీల మొకాద్దం (హమాలీలో పెద్ద) గోమర్తి రాజు (39)కు తీవ్రగాయాలయ్యాయి. వెనుక కూర్చున్న ఎనిమిది మందికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను నేషనల్ హైవే అంబులెన్స్‌లో జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ రాజు చికిత్స పొందుతూ మృతి చెందాడు. డ్రైవర్ శ్యాంసుందర్ యాదవ్ పరిస్థితి విషమంగా ఉండగా ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. ముప్కాల్ ఎస్సై భాస్కర్ చారి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

వ్యక్తికి తీవ్రగాయాలు

పటాన్‌చెరు టౌన్: ప్రైవేట్ బస్సు అదుపు తప్పి బైక్‌ను ఢీకొట్టి తర్వాత వ్యక్తిపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో అతడికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన భానూర్ బీడీఎల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి కథనం ప్రకారం మండలంలోని క్యాసారానికి చెందిన మన్నే నర్సింలు రోజుమాదిరిగా బైక్‌పై కేసారం శివారులో ఉన్న తన వ్యవసాయ భూమి వద్దకు జూన్ 27న వెళ్లాడు. పొలం వద్ద ట్రాక్టర్‌తో దున్నిస్తూ పక్కకు నిల్చున్నాడు. ఈ క్రమంలో క్యాసారం నుంచి నందిగామ వైపు వెళ్తున్న ప్రైవేటు బస్సు అదుపు తప్పి ముందుగా బైక్‌ను తర్వాత నర్సింలును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన నర్సింలును చికిత్స కోసం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుడు నర్సింలు కుమారుడు మన్నే ప్రసాద్ శనివారం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తల్లీకూతురు అదృశ్యం



తపాటి రే



జ్యోతిక

పటాన్‌చెరు టౌన్: తల్లీకూతురు అదృశ్యమైన సంఘటన భానూర్ బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి కథనం ప్రకారం ఒడిశాకు చెందిన మహదేవ్ రామ్, భార్య తపాటి రే, కూతురు జ్యోతిక 3 నెలల క్రితం బతుకుదెరువు కోసం రామచంద్రాపురం పరిధిలోని వెలమల సమీపంలో ఉంటున్నారు. అక్కడే బ్రిక్ మోర్ కంపెనీలో పని చేసుకుంటున్నారు. ఈ క్రమంలో జూన్ 30న పనిపై మహదేవ్ రామ్ బయటకెళ్లి తిరిగి ఇంటికొచ్చే లోపు భార్య, కూతురు కనిపించలేదు. మహదేవ్ రామ్.. ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో భార్య, కూతురు అదృశంపై శనివారం మహదేవ్ రామ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు చోట్ల ఇద్దరు ఆత్మహత్య

రైలు కింద పడి..



తుక్కప్ప మృతదేహం

జహీరాబాద్: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ సమీపంలో రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటుచేసుకుంది. వికారాబాద్ రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని ఆర్యనగర్‌కు చెందిన తుక్కప్ప(55) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి వివాహం కాలేదు, అతడి మానసిక పరిస్థితి సక్రమంగా లేదని రైల్వే పోలీసులు తెలిపారు. అతడి ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియరాలేదు. తుక్కప్ప మృతదేహం జహీరాబాద్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. వికారాబాద్ రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మృతుడు వంశీ (ఫైల్)

ములుగు(గజ్వేల్): ఓ యువకుడు చెట్టుకు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన శనివారం ఆలస్యంగా వెలుగుచూసింది. ములుగు హెడ్ కానిస్టేబుల్ సలీం కథనం ప్రకారం.. మామిడ్యాల గ్రామానికి చెందిన తలారీ వంశీ (21) శుక్రవారం మధ్యాహ్నం మర్కూక్ మండలం భవానందపూర్ పాండురంగాశ్రమానికి వెళ్లాడు. సాయంత్రం తిరిగి ఇంటికి చేరుకున్నాడు. ఆ కొద్దిసేపటికే ఇంటి నుంచి బయటకు వెళ్లిన వంశీ అదే రోజు రాత్రి కొండపోచమ్మ రిజర్వాయర్ పక్కన గల తన వ్యవసాయ భూమిలో ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు దర్యాప్తులో ఉంది.

ధరల పట్టిక ఏర్పాటు చేయాలి

హుస్నాబాద్: పట్టణంలో ప్రతి శుక్రవారం నిర్వహించే వారసంతలో ధరల పట్టిక ఏర్పాటు చేయాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఒక ప్రకనటలో డిమాండ్ చేశారు. వారసంతలో పశువుల క్రయవిక్రయాల్లో కంట్రాక్టర్లు రైతులను నిలువుదోపిడీ గురిచేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ అధికారులు నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అంగడి వేలం అధికమైందని రైతులు, చిరువ్యాపారులు, పార్కింగ్ వాహనాలకు మున్సిపల్ వారు నిర్ణయించిన ధరల కంటే డబుల్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి ధరల పట్టికను వారసంతలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు



కృతజ్ఞతలు తెలుపుతున్న గౌడసంఘం సభ్యులు

దుబ్బాక రూరల్: అక్బర్‌పేట–భూంపల్లి మండలం బొప్పాపూర్‌లో ఉన్న రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రహరీ నిర్మాణానికి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి రూ.5లక్షలు నిధులు ప్రకటించడంపై గౌడసంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కైలాశ్, సర్పంచ్ బండమీది బాలమణి మల్లయ్య, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, రొట్టె రాజమౌళి, పోతనక రాజయ్య, జీడిపల్లి రవి, శ్రీనివాస్, కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.